# దివ్యాంగులకు చేయూత..ట్రస్ట్ ఫండ్..నేషనల్ ఫండ్




## దివ్యాంగులు - హక్కులు

**వికలాంగుల (సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ, పూర్తి భాగస్వామ్యం) చట్టం -1995**

- వికలాంగుల (సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ, పూర్తి భాగస్వామ్యం) చట్టం - 1995 జనవరి 1, 1996 నుంచి అమల్లోకి వచ్చింది. వికలాంగులకు సమానావకాశాలు కల్పించేందుకు, జాతీయ నిర్మాణంలో భాగస్వామ్యాన్ని ఏర్పరిచేందుకు ఉద్దేశించిన అతి ముఖ్యమైన అడుగుగా ఈ చట్టాన్ని అభివర్ణిస్తారు. విద్య, ఉద్యోగాలు, వృత్తివిద్య, శిక్షణ, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, పరిశోధన, మానవ వనరుల అభివృద్ధి, ప్రోత్సాహకర పరిస్థితులు, వికలాంగులకు పునరావాసం, నిరుద్యోగభృతి, ప్రత్యేక బీమా వంటి అంశాలతో కూడిన చట్టం వారి అభ్యున్నతికి దోహదపడుతుంది.

**ఈ చట్టంలోని ముఖ్యాంశాలు**

- వికలాంగత్వం ఏర్పడే పరిస్థితులను ముందుగానే గుర్తించి వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే విధానాలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం, మాతాశిశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు చర్యలు చేపట్టడం.
- వికలాంగ బాలలకు 18 సంవత్సరాల వయసు నిండే వరకు ఉచిత విద్యను, పాఠ్య పుస్తకాలను వసతిని అందించేందుకు ప్రత్యేక పాఠశాలలు లేదా ఉన్న పాఠశాలలోనే ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలి.
- వారు పాఠశాలలకు చేరుకునేందుకు అవసరమైన రవాణా సౌకర్యాలు కల్పించడం, పరీక్ష, శిక్షణా విధానాలను వారికి అనుకూలంగా తయారు చేయడం, ఆర్థిక ప్రోత్సాహకాలు స్కాలర్‌షిప్‌లను అందించాలి. బధిరులందరికీ ఒకే భాష అమల్లో ఉండే విధంగా చూడాలి.
- వికలాంగులకు విద్య, శిక్షణ ఇచ్చేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు.
- వికలాంగులకు కనీసం 3 శాతం సీట్లు రిజర్వ్ చేసే విద్యా సంస్థలకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆర్థిక సహాయం
- ప్రభుత్వ ఉద్యోగాల్లో తీవ్రమైన వికలాంగత్వం కలిగిన వారికి 3 శాతం రిజర్వేషన్లు, తక్కువ వికలాంగత్వం కలిగినవారికి 1 శాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించడం. వారికి ఆరోగ్య, రక్షణ సౌకర్యాలను కల్పించడం. ఉద్యోగ నిర్వహణలో వికలాంగులైన వారికి అదే సంస్థలో వారు చేయగలిగిన ఉద్యోగం కల్పించడం.
- పేదరిక నిర్మూలన పథకాల్లో కనీసం 3 శాతం వికలాంగులకు కేటాయించడం, సాంఘిక భద్రత కల్పించడం.
- వారికి గృహ, వ్యాపార, ఆరోగ్య సౌకర్యాలను, నివాస స్థలాలను ఏర్పాటు చేయడం. వారికి కావలసిన కృత్రిమ అవయవాలను తయారు చేసి అందజేయడం. మరింత అధునాతన కృత్రిమ అవయవాలకు ప్రోత్సహించడం.
- బహిరంగ స్థలాల్లో వారికి ఎదురయ్యే వివక్ష నుంచి రక్షణ కల్పించడం, బస్సులు రైళ్లు వాహనాల్లో ప్రయాణించేందుకు అనువుగా అనుకూలమైన సౌకర్యాలను, ప్రత్యేకంగా సీట్లను కేటాయించడం.
- వికలాంగ ఉద్యోగులకు ప్రత్యేక బీమా సౌకర్యాలు కల్పించడం, వికలాంగుల అభ్యున్నతికి కృషిచేసే ప్రభుత్వేతర సంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందించడం.
- ఈ చట్టం ద్వారా వారికి కల్పించిన ప్రత్యేక హక్కులు సరిగా అమలు చేయకపోయినా, ఉల్లంఘించిన వారికి సాంత్వన చేకూర్చేందుకు ప్రత్యేకంగా నియమించిన అధికారులకు వారు ఫిర్యాదు చేయవచ్చు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వార్షిక బడ్జెట్‌ల్లో, పంచవర్ష ప్రణాళికల్లో వారికి ప్రత్యేకంగా నిధుల కేటాయింపు.
- ప్రభుత్వంలోని అన్ని శాఖలు కంపెనీలు సంస్థలు ఉద్యోగాల్లో వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్ కల్పించాలని సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. వీరికి కోటా మంజూరు చేసే క్రమంలో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సూత్రం వర్తించదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి. సదాశివం నేతృత్వంలోని ధర్మాసనం 2013,అక్టోబర్ 8న స్పష్టం చేసింది.

**1995 వికలాంగుల చట్టం ప్రకారం వైకల్యంలోని రకాలు**

1) పాక్షికంగా చూపు కోల్పోవడం
2) పూర్తిగా చూపు కోల్పోవడం
3) కుష్టువ్యాధి
4) మాట/ వినికిడి లోపం గలవారు
5) మానసిక రుగ్మతలు
6) శారీరక లోపం గలవారు
7) బుద్ధిమాంద్యం

**భారతదేశ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని దివ్యాంగుల వివరాలు**

- ఆగస్టు 2016న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం 22.66 లక్షల మంది దివ్యాంగులున్నట్లు జాతీయ జనాభా లెక్కల విభాగం వెల్లడించింది. దేశ వ్యాప్తంగా మొత్తం దివ్యాంగుల సంఖ్య 2.68 కోట్లు ఉండగా అందులో దాదాపు 8.5 శాతం మంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్లు తేలింది. వీరిలో 12, 24,456 మంది పురుషులు కాగా 10,42,148 మంది మహిళలు. వీరిలో అత్యధిక మంది కదలికకు సంబంధించిన వైకల్యాన్ని ఎదుర్కొంటున్నట్లు వెల్లడైంది.
- దివ్యాంగుల్లో 8.5 శాతం మాత్రమే పట్టభద్రులు: దేశంలోని దివ్యాంగుల్లో కేవలం 8.5 శాతం మాత్రమే పట్టభద్రులని ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2.68 కోట్ల మంది దివ్యాంగుల్లో 1.46 కోట్ల (54.5 శాతం) మంది అక్షరాస్యులు డిగ్రీ, ఆపై విద్య అభ్యసించిన పురుషులు 9 శాతం కాగా మహిళలు 7.7 శాతం. దశాబ్దం క్రితం దివ్యాంగుల్లో అక్షరాస్యుల శాతం 49.3 శాతంగా ఉంది.

**వికలాంగులు- పథకాలు**

- రాజ్యాంగం 7వ షెడ్యూల్‌లోని రాష్ట్ర జాబితాలో అంగవైకల్యం అనే అంశం ఉంది.

**దీనదయాళ్ వికలాంగుల పునరావాస పథకం**

- ఈ పథకం కింద వికలాంగుల సంక్షేమ నిర్దేశిత పాఠశాలలు, వృత్తి విద్యా కేంద్రాలు, పోప్ హోమ్, కమ్యూనిటీ పునరావాస కేంద్రాలు పనిచేస్తున్నాయి.
- మానసిక, శారీరక వికలాంగులకు అవసరమైన సహాయ పరికరాలను అందిస్తున్నారు.
- కేంద్ర ప్రభుత్వం వికలాంగ పరిశోధకులకు ఎస్సీ, ఎస్టీలతో సమానంగా ప్రతినెలా రూ.20,000 పారితోషికంగా ఇస్తున్నది.
- 1985లో జీవో -1995 ద్వారా వికలాంగులకు మిగులు భూముల్లో 5 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. కానీ అది ఇంకా అమలు కాలేదు.
- 20 శాతం నుంచి 39 శాతం వరకు వైకల్యం ఉన్న వికలాంగులకు నెలకు రూ.200 పింఛను ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం 2013, డిసెంబర్ 2న నిర్ణయించింది. అప్పటివరకు 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికే పింఛన్లు ఇచ్చేవారు.
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల పింఛన్ రూ.500 నుంచి రూ.1500లకు పెంచారు. రెండోసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత 3016 చేశారు. 2023 జూలై నుంచి మరో రూ.1000 పెంచి రూ.4016 చేశారు.
- వికలాంగులకు ఇళ్ల నిర్మాణానికి రూ.లక్ష వరకు రుణం ఇస్తామని, పీజీ పూర్తిచేసిన విద్యార్థులకు ప్రొఫెషనల్స్‌కు ఉపయుక్తంగా ఉండే విధంగా 3జీ ఫోన్లు, AAY కార్డు లేని వికలాంగులందరికీ కార్డులు అందజేస్తామని, వడ్డీ లేని రుణాలిచ్చేలా చర్యలు తీసుకుంటామని, డిగ్రీ ఫస్ట్ క్లాస్ వచ్చిన విద్యార్థులు పీజీలో చేరితే వారికి మోటారు సైకిళ్లు అందించనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చింది.
- దివ్యాంగులు వాడే ప్రత్యేక వాహనాలకు మాత్రమే టోల్ రుసుమును మినహాయిస్తున్నట్లు కేంద్ర రవాణా శాఖ పేర్కొంది.

**వికలాంగుల కోసం కృషి చేస్తున్న జాతీయ సంస్థలు**

- వికలాంగులకు పునరావాస సేవలను అందించాలనే ఉద్దేశంతో సామాజిక న్యాయం సాధికారత శాఖ అనేక స్వచ్ఛంద సంస్థలకు నిధులను అందిస్తున్నది.

1) మానసిక వైకల్యం, వైకల్యాల జాతీయ ట్రస్టు వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నది.
2) దేశంలో 216 జిల్లా పునరావాస కేంద్రాలు వికలాంగులకు సేవలందిస్తున్నాయి.
3) డిజెబిలిటీ అఫైర్స్ శాఖ నేషనల్ హ్యాండీకాప్డ్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌ఎఫ్‌డీసీ) ద్వారా అర్హులైన వికలాంగ విద్యార్థులకు రూ.2500 స్కాలర్‌షిప్స్‌ను అందిస్తుంది. ఈ స్కాలర్‌షిప్ రెండు రకాలు
ఎ) స్కాలర్‌షిప్ స్కీం (ట్రస్ట్‌ఫండ్)
బి) స్కాలర్‌షిప్ స్కీం (నేషనల్ ఫండ్)

**స్కాలర్‌షిప్ స్కీం (ట్రస్ట్‌ఫండ్)**

- ఈ స్కీం పరిధిలో రూ.2000 స్కాలర్‌షిప్స్‌ను ఇస్తారు. గుర్తింపు పొందిన సంస్థల్లో డిగ్రీ, పీజీ స్థాయి ప్రొఫెషనల్ టెక్నికల్ కోర్సులు చదువుతున్నవారు వీటికి అర్హులు.
- వీటిలో 30 శాతం స్కాలర్‌షిప్స్‌ను బాలికలకు కేటాయించారు. ఒకవేళ బాలికలు లేని పక్షంలో వీటిని బాలురకు ఇస్తారు.
- దరఖాస్తుదారులు అకడమిక్ ఇయర్‌లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఫీజు రియంబర్స్‌మెంట్ ఉన్న ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీల్లో చదివేవారికి మెయింటెనెన్స్, అలవెన్స్ కింద ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న డిగ్రీ విద్యార్థులకు నెలకు రూ.2,500/-, పీజీ విద్యార్థులకు రూ.3000 చెల్లిస్తారు. అదేవిధంగా ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న డిగ్రీ విద్యార్థులకు పుస్తకాలు/ స్టేషనరీ అలవెన్స్ కింద ఏడాదికి రూ.6,000/-, పీజీ విద్యార్థులకు అయితే రూ.10,000 చెల్లిస్తారు.
- వికలాంగ విద్యార్థులకు అవసరమైన పరికరాలు (హియరింగ్/ కళ్లు/ ట్రై సైకిల్స్/ ఆర్టిఫిషియల్ లెగ్స్/హ్యాండ్స్) తదితరాలు కొనుగోలు చేయడానికి ధన సహాయం చేస్తారు. జీవితంలో ఒకసారి మాత్రమే దీన్ని ఇస్తారు.
- ఈ పథకం కింద స్కాలర్‌షిప్స్ పొందాలనుకునేవారి తల్లిదండ్రుల నెల ఆదాయం రూ.25,000 లేదా వార్షిక ఆదాయం రూ.3 లక్షలు మించరాదు.
- ఈ స్కీం కింద స్కాలర్‌షిప్స్ పొందేవారు ఇతర స్కాలర్‌షిప్స్ ఏవీ తీసుకోకూడదు.

**స్కాలర్‌షిప్ స్కీం (నేషనల్ ఫండ్)**

- ఈ స్కీం కింద రూ.500 స్కాలర్‌షిప్స్ ఇస్తారు.
- ఉన్నత / ప్రొఫెషనల్/టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారికి వీటిని ఇస్తారు.
- ఏటా జూలై 1 నుంచి ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలి.
- డిగ్రీస్థాయిలో ప్రొఫెషనల్ కోర్సులు చేస్తూ హాస్టల్‌లో ఉన్నవారికి నెలకు రూ.1,000, డే స్కాలర్స్‌కు రూ.700 ఇస్తారు. అదే విధంగా డిప్లొమా/ సర్టిఫికెట్ కోర్సు చేసేవారికి నెలకు రూ.700(హాస్టల్‌లో ఉండేవారికి), డే స్కాలర్స్‌కు రూ.400 ఇస్తారు.
- ప్రొఫెషనల్ కోర్సులు చదివే అంధ/బధిర విద్యార్థులకు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ తీసుకోవడానికి నిధులను సమకూరుస్తారు.
- ఈ పథకం కింద స్కాలర్‌షిప్ తీసుకోవాలనుకునేవారి తల్లిదండ్రుల ఆదాయం నెలకు రూ.15000/- కు మించరాదు. లేదా వార్షికాదాయం రూ.1.80 లక్షలు దాటరాదు.
- ఈ స్కాలర్‌షిప్ పొందే సమయంలో వేరే ఇతర స్కాలర్‌షిప్స్‌ను పొందరాదు.

**వైకల్యం- కొన్ని ముఖ్యాంశాలు**

- ప్రపంచ జనాభాలో 15 శాతం మంది లేదా కనీసం వందకోట్ల మంది ఏదో ఒక రకమైన వైకల్యంతో ఉంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఇటీవల వైకల్యంపై విడుదల చేసిన ప్రపంచ నివేదికలో వెల్లడించింది. ఈ లెక్కన భారతీయుల్లో 15 కోట్ల మంది ఏదో ఒక వైకల్యంతోనే ఉన్నట్లు తెలియజేసింది.

**క్రాస్ డిజేబిలిటీ మూవ్‌మెంట్ ఇన్ ఇండియా**

- 1993లో డిజేబుల్డ్ రైట్స్ గ్రూప్ అనే పేరుతో భారతదేశంలోనే మొదటి క్రాస్ డిజేబిలిటీ అనే సంస్థ వైకల్యం ఉన్నవారందరితో కలసి పోరాటం మొదలు పెట్టింది.

**కన్వెన్షన్ ఆఫ్ ద రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబిలిటీస్ (సీఆర్‌పీడీ)**

- వికలాంగులకు సంబంధించిన మొదటి మానవ హక్కుల ఒప్పందాన్ని ఐక్యరాజ్యసమితి 61వ సమావేశం సందర్భంగా సీఆర్‌పీడీని 2006 డిసెంబర్ 13న ప్రకటించింది. వికలాంగులు సమాజంలో అత్యంత నిరుపేదలుగా, దుర్బరులుగా ఉన్నారని అందువల్ల వారి మానవ హక్కులను పరిరక్షించాలని సీఆర్‌పీడీ సూచించింది. వైకల్యం ఒక మానవ హక్కుల సమస్య అని ఇది నిరూపించింది. 2006 ఎన్‌సీపీఈడీపీ, డీఆర్‌జీలు 2007 అక్టోబర్ 2 నుంచి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభమైనట్లు ప్రకటించాయి. దానితో భారత ప్రభుత్వం దిగివచ్చి 2007 అక్టోబర్ 1న సీఆర్‌పీడీకి ఆమోదం తెలిపింది. ప్రపంచంలో సీఆర్‌పీడీని గుర్తించిన 7వ దేశంగా భారతదేశం ఖ్యాతి గడించింది.
- సీఆర్‌పీడీని ఆమోదించిన తర్వాత దాని స్ఫూర్తికి అనుగుణంగా (1995 నాటి చట్టాన్ని సవరించే బదులు) ఒక వికలాంగుల హక్కుల చట్టాన్ని కొత్తగా తీసుకురావాలని డీఆర్‌జీ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా ప్రభుత్వం ఏప్రిల్ 2010లో ఒక కమిటీని నియమించింది. 14 నెలల తర్వాత 2011 జూన్ 30న కమిటీ తన ప్రతిపాదనలను సమర్పించింది. మరో 14 నెలల తర్వాత సంబంధిత మంత్రిత్వ శాఖ కేంద్ర సాంఘిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ సెప్టెంబర్ 2012 నాటికి ఒక ముసాయిదా బిల్లును రూపొందించింది.

శ్రీతేజ పబ్లికేషన్స సౌజన్యంతో...

## విద్య, ఉద్యోగ సమాచారం

### బీఈఎంఎల్‌లో...

**భారత ప్రభుత్వ సంస్థ బీఈఎంఎల్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 100
- పోస్టులు: ఐటీఐ ట్రెయినీస్, ఆఫీస్ అసిస్టెంట్ ట్రెయినీస్
- విభాగాలు: ఫిట్టర్, టర్నర్, మెషినిస్ట్, ఎలక్ట్రీషియన్, వెల్డర్
- దరఖాస్తు, చివరితేదీ, ఎంపిక వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్:https://www.bemlindia.in/careers

### ఎన్ఐఎన్‌లో..

**హైదరాబాద్ తార్నాకలోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 44
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్, ల్యాబొరేటరీ అటెండెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 23
- నోట్: వీటితోపాటు ఎల్‌డీసీ-6, లైబ్రరీ క్లర్క్-1, యూడీసీ-6, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్-1 ఖాళీ ఉన్నాయి. ఈ పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాసుకు చివరితేదీ జూన్ 25
- వెబ్‌సైట్: www.nin.res.in

### వాలీబాల్ క్రీడాకారులకు...

**బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో వాలీబాల్ క్రీడాకారిణులకు కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: క్లర్క్ (కస్టమర్ సర్వీస్ అసోసియేట్)
- ఈ పోస్టులకు వాలీబాల్ క్రీడాకారిణులు మాత్రమే అర్హులు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జూలై 8
- వెబ్‌సైట్: https://bankofmaharashtra.in/careers

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: పాలిటీ, తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దక్షిణాపథంలోని జనపదం ఏది?

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

**1. ప్రతిపాదన(ఎ): అశ్మక జనపదం ఉన్న జిల్లా నిజామాబాద్ జిల్లా.**
**కారణం(ఆర్) : అశ్మక జనపద రాజధాని బోధన్**
**సరైన సమాధానాన్ని గుర్తించండి.**
1) (ఎ) నిజం, కానీ (ఆర్) తప్పు
2) (ఎ) తప్పు కానీ (ఆర్)నిజం
3) (ఎ), (ఆర్) రెండూ నిజం, (ఆర్)కు (ఎ) సరైన వివరణ
4) (ఎ), (ఆర్) రెండు నిజం కానీ (ఆర్)కు (ఎ) సరైన వివరణ కాదు

**2. తెలంగాణ అనే పదం దేని నుంచి వచ్చింది?**
1) త్రిలింగ 2) తేలింగ
3) తెలంగ 4) పైవన్నీ

**3. కింది వాటిని జతపరచండి?**

| | |
|---|---|
| ఎ) ఆది పురాణాలు రాసింది | 1) పాల్కురికి సోమనాథుడు |
| బి) ప్రతాపరుద్ర యశోభూషణం రాసింది | 2) పంపకవి |
| సి) గాథసప్తశతి రచించినది | 3. విద్యానాథుడు |
| డి) పండితారాధ్య చరిత్ర ఎవరి రచన | 4) హాలుడు |

**సరైన సమాధానాన్ని గుర్తించండి.**
1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-3, బి-1, సి-4, డి-2

**4. కింది వాటిని జతపరచండి?**

| | |
|---|---|
| ఎ) ఓడగుర్తు బొమ్మలు ఉన్న నాణేలను ముద్రించిన రాజు | 1. వెండి |
| బి) శాతవాహనుల టంకశాల ఉన్న నగరం | 2) కొండాపురం |
| సి) శాతవాహనుల కాలంలోనే కర్షాపణ నాణెం | 3) సువర్ణ నాణెం |
| డి) శాతవాహనుల కాలంలోనే బంగారు నాణేలు | 4) యజ్ఞశ్రీ శాతకర్ణి |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2 4) ఎ-4, బి-2, సి-1, డి-3

**5. కింది వివరణలు పరిశీలించండి?**
ఎ) తెలంగాణ ప్రాంతం నుంచి కోస్తా ఆంధ్రకు ఎగుమతులు, దిగుమతులను ప్రస్తావించిన గ్రంథం అజ్ఞాత నాయకుడు రాసిన పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్‌సీ
బి) దక్షిణ పథ వర్తక వ్యాపారాలు, తెలంగాణ ఆర్థిక స్థితిగతులు ప్రస్తావించిన గ్రంథం కౌటిల్యుడి అర్థశాస్త్రం

**6. ప్రతిపాదన(ఎ)-సముద్ర వ్యాపార విశేషాలను మోటుపల్లి శాసనం తెలియజేస్తుంది.**
కారణం(ఆర్) తెలంగాణలో లభ్యమైన తొలి శాసనాలు ప్రాకృతభాషలో ఉన్నాయి.
1) (ఎ) నిజం, కానీ (ఆర్) తప్పు
2) (ఎ) తప్పు కానీ (ఆర్)నిజం
3) (ఎ), (ఆర్) రెండూ నిజం, (ఆర్)కు (ఎ) సరైన వివరణ
4) (ఎ), (ఆర్) రెండు నిజం కానీ (ఆర్)కు (ఎ) సరైన వివరణ కాదు

**7. ప్రతిపాదన(ఎ):ఆచార్య పరబ్రహ్మ శాస్త్రి అభిప్రాయం ప్రకారం శాతవాహనుల జన్మస్థలం నిజామాబాద్ ప్రాంతం**
**కారణం(ఆర్):** పురావస్తు శాస్త్రవేత్త పరబ్రహ్మ శాస్త్రి అభిప్రాయం ప్రకారం తెలుగువారు నివసించిన ప్రాంతం త్రిలింగదేశం
1) (ఎ) నిజం, కానీ (ఆర్) తప్పు
2) (ఎ) తప్పు కానీ (ఆర్)నిజం
3) (ఎ), (ఆర్) రెండూ నిజం, (ఆర్)కు (ఎ) సరైన వివరణ
4) (ఎ), (ఆర్) రెండు నిజం కానీ (ఆర్)కు (ఎ) సరైన వివరణ కాదు

**8. సాంచీస్థూపాన్ని పోలి ఉన్నట్లు తెలంగాణలో బౌద్ధ స్థూపం ఉన్న ప్రాంతం ఏది?**
1) ఫణిగిరి 2) ధూళికట్ట
3) పెద్ద బంకూర్ 4) పైవన్నీ

**9. కింది వాటిని జతపరచండి?**


| | |
|---|---|
| ఎ) తెలంగాణలో బ్రహ్మదేవుడి గుడి | 1) పొదనపాడు |
| బి) జైన దేవాలయం | 2) కొలనుపాక |
| సి) సపాదలక్ష దేశానికి ఉన్న మరోపేరు | 3) అలంపూర్ |
| డి) వేములవాడ చాళుక్యుల కాలంలో దక్షిణాన గోదావరి, మంజీరానది నుంచి మహా కాళేశ్వరం వరకు ఉన్న భూభాగానికి ఉన్న మరోపేరు | 4) సపాదలక్ష దేశం |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-2, బి-4, సి-1, డి-3 4) ఎ-4, బి-3, సి-2, డి-1

**10. కింది వాటిని జతపరచండి?**

| | |
|---|---|
| ఎ) వలిగొండ బృహత్ శిలా యుగం సమాధులను ఎవరు కనుక్కొన్నారు | 1. రాబర్ట్ బ్రూస్ పుట్ |
| బి) తెలుగు నేలపై పురావస్తు పరిశోధనలు అనే పుస్తకం రచించింది ఎవరు | 2. సుబ్రమణ్యం |
| సి) ది కుతుబ్ షాహీస్ ఆఫ్ గోల్కొండ పుస్తక రచయిత | 3) హెచ్.కె. షేర్వానీ |
| డి) పురావస్తు శాస్త్ర రచన తెలియని నాణేలు పుస్తక రచయిత | 4) పరబ్రహ్మశాస్త్రి |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-3, బి-4, సి-1, డి-2 4) ఎ-4, బి-3, సి-2, డి-1



**11. కింది వివరణలు పరిశీలించండి.**
ఎ) గాథా సప్తశతి రాసిన హాలుడు శాతవాహన రాజు
బి) తెలగాణ్యులు అంటే కాకతీయుల కాలంలో బ్రాహ్మణులు
సి) తెల్లాపూర్ , వెలిచెర్ల, తిరుమల, చిన్నకంచి శాసనాలు తెలంగాణ పదాన్ని పేర్కొన్న శాసనాలు
డి) తెలివాహన నది అంటే గోదావరి నది
**సరైన జవాబులు ఎంపిక చేయండి?**
1) ఎ 2) సి
3) ఎ, బి 4) ఎ, సి, డి

**12. దిగువపాత రాతి యుగం నాటి ఆయుధాలు ఏ ప్రాంతంతో పోలి ఉన్నాయి?**
1) అమెరికాలోని కొలరాడో ప్రాంతం
2) రష్యా ప్రాంతం 3) నైలునది
4) ఆఫ్రికాలోని అహ్యాలియన్ ప్రాంతం

**13. కింది వివరాలను పరిశీలించి సరైన సమాధానాలను ఎంపిక చేయండి.**

| చారిత్రక ఆధారాలు | లభించిన ప్రాంతం |
|---|---|
| ఎ) దున్నపోతు తల మట్టి బొమ్మ లభించిన ప్రాంతం | 1) ఉప్పేరు (మహబూబ్‌నగర్) |
| బి) కుక్కల మట్టి బొమ్మలు లభించిన ప్రాంతం | 2) పోచంపాడు (నిజామాబాద్) |
| సి) కొమ్ములు తిరిగిన పొట్టేలు మట్టి బొమ్మలు లభించిన ప్రాంతం | 3) పెద్దబంకూర్ (కరీంనగర్) |
| డి) దంతపు పూసలు, గాజులు లభించిన ప్రాంతం | 4) నెల్లిమిల్లి (ఖమ్మం) |

**సరైన సమాధానాన్ని గుర్తించండి.**
1) ఎ-3, బి-2, సి-1, డి-4 2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-1, బి-3, సి-2, డి-4 4) ఎ-1, బి-2, సి-3, డి-4

**14. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ) మెదక్ జిల్లా కొండాపూర్‌లో లభించిన బృహత్ శిల సమాధుల్లో గుర్రపు అస్థిపంజరం లభించింది
బి) నల్లగొండ జిల్లా ఏలేశ్వరంలో ఒకే సమాధిలో స్త్రీ, పురుష అస్థిపంజరాలు లభ్యమయ్యాయి
సి) భద్రాద్రి కొత్తగూడెం పోలిశెట్టి చెరువు ప్రాంతంలోని సమాధుల్లో బంగారు ఉంగరం లభ్యమైంది
డి) గద్వాల జిల్లా వీరాపురంలో లభించిన సమాధుల్లో వరి, బార్లీ, కందులు మొదలైన ధాన్యాలు లభ్యమయ్యాయి
1) ఎ, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

**15. కింది వాటిని జతపరచండి?**

| బయల్పడిన వివిధ చిత్రాలు | ప్రాంతాలు |
|---|---|
| ఎ) మూపురం గల ఎద్దు చిత్రాలు | 1) రాచకొండ, ఆదోని, ధూపాడు గుట్ట |
| బి) రేఖా గణిత నమూనా చిత్రాలు | 2) పాండవుల గుట్ట, బుడిగపల్లి |
| సి) త్రిశూలం చిత్రాలు | 3) బొల్లారం, కోకాపేట |
| డి) బ్రాహ్మీలిపితో చిత్రాలు | 4) కేతవరం |

1) ఎ-4, బి-3, సి-1, డి-2 2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-1, బి-2, సి-3, డి-4 4) ఎ-4, బి-3, సి-2, డి-1

**16. కింది వాటిలో బృహత్‌శిలా యుగానికి చెందిన సరైన వాక్యను గుర్తించండి?**
1) ఇది గ్రామీణ సంస్కృతి
2) ఇది శిలా యుగానికి చెందిన సంస్కృతి
3) బాగా అభివృద్ధి చెందిన పట్టణ నాగరికత
4) ఈ కాలంనాటి ప్రజలు పెద్ద బండారాలతో నిర్మించిన గృహాలను బృహత్ శిలలు అంటారు

**17. కింది వాటిలో బృహత్ శిలాయుగ సంస్కృతికి సంబంధించి సరి కానిదేది?**
1) బృహత్ శిలాయుగ ప్రజలు భిన్న సంస్కృతులు, భిన్న మతాలను ఆచరించారు
2) వీరు పునర్జన్మలను నమ్ముతారు
3) వీరిలో మూఢవిశ్వాసాలు ప్రబలంగా ఉండేవి
4) బృహత్ శిలా యుగ సంస్కృతి ప్రధానంగా ఉత్తర భారతదేశంలో కేంద్రీకృతమైంది

**18. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ) తెలంగాణలో లభించిన నాణేల్లో ఎక్కువగా బ్రాహ్మీలిపి ఉంది
బి) ప్రాచీన నాణేలను నిష్కపణ, కర్షాపణ, రూపియా పేర్లతో పిలుస్తారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైవేవీకాదు

**19. కింది వాటిని జతపరచండి?**

| | |
|---|---|
| ఎ) డాల్మెన్ | 1) గ్రానైట్ రాళ్లతో చేసిన శవ పేటిక |
| బి) మెన్హిర్ | 2) జంతువు రూపంతో చేసిన అస్థికల కుండ |
| సి) సర్కోఫాగస్ | 3) సమాధి చుట్టూ శిలాస్తంభాల ఏర్పాటు |
| డి) సిస్ట్ | 4) భూమిపై ఉన్న శవ పేటికపై పెద్ద బండ రాళ్లు ఉంచడం |

1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-4, బి-3, సి-1, డి-2
3) ఎ-1, బి-2, సి-3, డి-4 4) ఎ-2, బి-1, సి-4, డి-3

**20. కింది వాటిలో సరికానిది గుర్తించండి?**
ఎ) చారిత్రక ఆధారాల ప్రకారం అశోకుడు అశ్మక రాజ్యాన్ని జయించి మగధలో విలీనం చేశాడు
బి) బుద్ధుడి శిష్యుడైన మహాకాత్యాయనుడు అశ్మక రాజుకు బౌద్ధ మతాన్ని బోధించాడు
సి) చుళ్ళ కళింగ జాతకం ప్రకారం కళింగరాజు అశ్మక రాజ్యంపై దండెత్తి విజయం సాధించాడు
డి) అశ్మక రాజ్యం తెలంగాణలోని నిజామాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతం
1) ఎ, సి 2) బి, సి
3) సి 4) పైవన్నీ సరైనవే

**21. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి?**
ఎ) మౌర్యుల శిలా శాసనాలు తెలంగాణలో ఏ ప్రాంతంలో కూడా లభించలేదు
బి) మౌర్యుల కాలంనాటి విద్ధాంక నాణేలు తెలంగాణలో అనేక ప్రాంతాల్లో లభించాయి
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైరెండూ కావు

**22. తెలంగాణలో కోటల అవశేషాలు కింది ఏ ప్రాంతాల్లో లభ్యమయ్యాయి?**
ఎ) ధూళికట్ట బి) పొదన
సి) కోటి లింగాల డి) పెద్ద బంకూరు
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**23. షోడశ మహా జనపదాలకు సంబంధించి దక్షిణాపథంలో ఉన్న జనపదం గురించి సరైనవి గుర్తించండి?**
ఎ) అశ్మక రాజ్యాన్ని రుషభనాథుడు పాలించాడని జైన గ్రంథాలు తెలుపుతున్నాయి
బి) పోదన రాజధానిగా ఉన్న అశ్మక రాజ్యం దక్షిణ భారతదేశంలోని ఉన్న ఏకైక జనపదం
సి) పాణిని తన అష్టాధ్యాయి గ్రంథంలో అశ్మక, కళింగ రాజ్యాలను ప్రస్తావించాడు
డి) విష్ణుపురాణం ప్రకారం అశ్మకుడు, మూలకుడు అనే ఇక్ష్వాకు రాకుమారులు దక్షిణాదిన రాజ్యాలు స్థాపించారు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, బి 4) ఎ, బి, సి, డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-4 | 3-2 | 4-4 |
| 5-4 | 6-3 | 7-3 | 8-4 |
| 9-2 | 10-1 | 11-4 | 12-4 |
| 13-1 | 14-2 | 15-3 | 16-3 |
| 17-4 | 18-3 | 19-1 | 20-1 |
| 21-3 | 22-4 | 23-4 | |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్, నిజామాబాద్

